# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 64 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శుక్రవారం 25 ఏప్రిల్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 64 25-04-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




నేడు ఢిల్లీకి చంద్రబాబు దంపతులు

మిగతా 2 లో..



# అంతగా 'కత్తి' కట్టిందెవరు!...

## హత్యకేసులో దర్యాప్తు ముమ్మరం

## పోలీసుల అదుపులో నిందితులు

ఒంగోలు ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తెదేపా నేత, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి హత్యకేసు దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఒంగోలులోని ఆయన కార్యాలయంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు అత్యంత పాశవికంగా హత్య చేశారు. అతని మృతదేహంపై 53 కత్తిపోట్లు ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ హత్య తీవ్ర కలకలం సృష్టించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హోంమంత్రి వంగలపూడి అనితతో పాటు రాష్ట్రస్థాయి పోలీసు ఉన్నతాధికారులు జిల్లాకు వచ్చారు. ఇప్పుడి హత్యలో సూత్రధారులు, పాత్రధారులు ఎవరనే విషయం పై పోలీసులు సీరియస్ గా దృష్టి సారించారు. మొత్తం 12 బృందాలు ఏర్పాటు చేసి నిందితులను పట్టుకునేందుకు తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు.

**బెదిరింపులు.. ముసుగులో కిరాతకులు....**

వీరయ్య చౌదరి మంగళవారం సాయంత్రం ఆరు గంటల తర్వాత సంతనూతలపాడు నుంచి ఒంగోలు నగరం పాత జాతీయ రహదారి సమీపంలోని రెవెన్యూ కాలనీలో ఉన్న తన కార్యాలయానికి వచ్చినట్లు సమాచారం. ఆయన కార్యాలయంలోనే ఉన్నట్లు తెలుసుకుని ముసుగు వేసుకున్న నలుగురు వ్యక్తులు అక్కడికి వచ్చారు. ఒకరు కింద కాపలాగా ఉండగా.. ముగ్గురు రెండో అంతస్తులోని కార్యాలయానికి వెళ్లి తలుపులు మూసి వేశారు. ఎందుకు తలుపులు మూశారని ప్రశ్నించిన కార్యాలయ సిబ్బంది మెడపై కత్తి పెట్టి చంపుతానంటూ ఒకరు బెదిరించగా.. మరో ఇద్దరు కత్తులతో

- తరువాయి 2లో..



# ఏరి పారేస్తాం..

## కలలో కూడా ఊహించని విధంగా శిక్ష విధిస్తాం..

## ఉగ్రవాదులకు ప్రధాని మోదీ హెచ్చరిక

న్యూఢిల్లీ ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

పహెల్గామ్‌లో దారుణానికి పాల్పడ్డ ఉగ్రవాదులకు మోదీ గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఈ దారుణంపై తొలిసారి ఆయన స్పందిస్తూ తీవ్ర హెచ్చరికలు చేశారు. జమ్మూకశ్మీర్‌లోని పహెల్గామ్‌లో అమాయక పర్యాటకులను బలితీసుకున్న ఉగ్రవాదులకు ప్రధాని మోదీ తీవ్ర హెచ్చరిక చేశారు. కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామని అన్నారు. బీహార్‌లోని మధుబనిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని తొలిసారిగా కశ్మీర్ ఘటనపై స్పందించారు. ఇది పర్యాటకులపై జరిగిన దాడి కాదని, భారత్‌పై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. ఉగ్రవాదానికి పాల్పడిన వారు భారీ మూల్యం చెల్లించుకుంటారని స్పష్టం చేశారు. ఈ దాడికి పాల్పడిన వారితో పాటు, దాడి వెనకున్న కుట్రదారులను కూడా ఊహించని విధంగా శిక్షిస్తామని అన్నారు. అంతకుమునుపు.. ఉగ్రవాదానికి బలైన వారికి సంతాప సూచకంగా ప్రధాని ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. అనంతరం.. ప్రసంగిస్తూ ఉగ్రమూకలకు, వారిని ప్రోత్సహిస్తున్న వారికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు."వారు భారత్ ఆత్మపై దాడి చేసే దుస్సాహసం చేశారు. ప్రపంచానికి మేము చెప్పేది ఒక్కటే.. ఉగ్రవాదులను, వారికి సాయమందించిన వారందరికీ గుర్తించి శిక్షిస్తాము. భూమి అంచుల వరకూ వారిని వెంటాడి పట్టుకుంటాము. ఉగ్రవాదంతో భారత్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు" అని మోదీ నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా ఉగ్రవాదుల ఘాతుకాన్ని ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో యావత్ దేశం ఏకమైందని అన్నారు. పహెల్గామ్‌లోని బైసారంలో పర్యటనకు వచ్చిన టూరిస్టులను మంగళవారం నాడు ఉగ్రవాదులు కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది మృతి చెందారు. ఈ దాడి కుట్రదారు పాక్‌పై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం మోదీ అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ కమిటీ పాక్‌పై పలు చర్యలకు ఉపక్రమించింది. సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడంతో పాటు దౌత్య పరమైన చర్యలకు ఉపక్రమించింది. పాక్‌లో భారత సాయుధదళాల సలహాదారులను వెనక్కు పిలిపించుకోవడంతో పాటు ఇక్కడున్న పాక్ రక్షణ శాఖ సలహాదారులను కూడా దేశం వీడాలని ఆదేశించింది.

# టెక్నాలజీతో.. మెరుగైన పౌర సేవలు


## సిఎం చంద్రబాబు నాయుడు

అమరావతి ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆధునిక టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడం ద్వారా మరింత మెరుగైన పౌర సేవలు అందించవచ్చునని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఐటీ ఇ&సి డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో

- తరువాయి 2లో..







## గ్రామాభివృద్ధికే..

# పంచాయతీల నిధులు


## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

అమరావతి ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

గ్రామాలు స్వయం ప్రతిపత్తి గల వ్యవస్థలుగా ఏర్పడాలని గాంధీజీ చెప్పేవారని, తాను నగరాల్లో ఉన్నా పల్లెల్లో ఉండాలనే కోరిక ఉండేదని డిప్యూటీ సీఎం, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. పల్లెల అభివృద్ధి ఎంతో కీలకం అని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సభ గురువారం అమరావతిలోని సికె కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా గ్రామీణాభివృద్ధిని చూపిస్తూ ఏర్పాటు చేసిన ప్రదర్శనను

- తరువాయి 2లో..



## ముగిసిన అమెరికా ఉపాధ్యక్షుడు

# జె.డి.వాన్స్ భారత్ పర్యటన

మిగతా 3 లో..

# విడదల గోపి అరెస్ట్

విజయవాడ, ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మాజీ మంత్రి విడదల రజిని మరిది గోపిని హైదరాబాద్ గచ్చిబౌలిలో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. గచ్చిబౌలిలోని విప్రో సర్కిల్ వద్ద గురువారం నాడు గోపిని అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు గచ్చిబౌలి పీఎస్ కు తీసుకొచ్చి అరెస్టు సమాచారమిచ్చారు. అక్కణ్నుంచి విజయవాడకు విడదల గోపిని తరలించారు. ఏసీబీలోని సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ గోపిపై నమోదైన కేసు దర్యాప్తు చేస్తోంది.



యడ్లపాడులో కంకర క్వారీ యజమానులను బెదిరించి డబ్బు వసూలు చేశారని గోపిపై కేసు నమోదైంది. ఇదే కేసులో మాజీ మంత్రి విడదల రజిని కూడా నిందితురాలిగా ఉన్నారు. విడదల రజిని, ఆమె మరిది గోపిపై కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు

- తరువాయి 2లో..

# ఏపిలో రెడ్ బుక్ పాలన నడుస్తోంది

## వైసీపీ అధినేత జగన్ ధ్వజం

తాడేపల్లి ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపిలో రెడ్ బుక్ పాలన నడుస్తోందని వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. వైసీపీకి చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో గురువారం వైఎస్ జగన్ భేటీ అయ్యారు. కంబదూరు, తిరుపతి రూరల్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, ప్రొద్దుటూరు, వెంకటగిరి మున్సిపల్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు ఈ భేటీకి హాజరయ్యారు. సమావేశంలో పహల్గామ్ మృతులకు మౌనం పాటించి వైఎస్ జగన్, నేతలు సంతాపం ప్రకటించారు. అనంతరం జగన్ మాట్లాడుతూ.. ఉపఎన్నికలు, అవిశ్వాస తీర్మానాల సమయంలో వైసీపీ ప్రజాప్రతినిధులు తెగువ చూపారని అభినందించారు. వారందరికీ సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. ఏపీలో దుర్మార్గమైన రెడ్‌బుక్ పాలన నడుస్తోందని ఆయన మండిపడ్డారు. టిడిపి పాలన ఏడాది పూర్తి కాకుండానే తీవ్ర ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటోందని, ఈ వ్యతిరేకతను అణచివేయడం సాధ్యం కాదని అన్నారు. టిడిపి మేనిఫెస్టో అమలు చేయకపోతే మా కార్యకర్తలు నిలదీస్తారని హెచ్చరించారు. బలం లేకపోయినా స్థానిక సంస్థల్లో టీడీపీ పోటీ చేస్తోందని తప్పుబట్టారు. ప్రజలు ఓడించారు కాబట్టే చంద్రబాబు

- తరువాయి 2లో..



# మరో ఐదుగురి అరెస్ట్..


## 307కి చేరిన అరెస్టులు



కోల్‌కతా : ముర్షిదాబాద్ హింసాకాండకు సంబంధించి మరో ఐదుగురిని పశ్చిమ బెంగాల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో మొత్తం అరెస్టయిన వారి సంఖ్య 307కి చేరుకుందని సీనియర్ అధికారి గురువారం ప్రకటించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వారిని అదుపులోకి తీసుకున్నామని, వారికి హింసాకాండతో ప్రత్యక్ష సంబంధం ఉందని అన్నారు. బుధవారం వారిని అరెస్ట్ చేశామని ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) తెలిపింది. ప్రస్తుతం ఒడిశా పోలీసుల అదుపులో ఉన్న ప్రధాన నిందితుడు జియావుల్ షేక్ చిన్న కుమారిడిని రాష్ట్రానికి రప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించింది. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ముర్షిదాబాద్‌లో ఏప్రిల్ 11, 12 తేదీల్లో జరిగిన అల్లర్లలో ముగ్గురు మరణించిన సంగతి తెలిసిందే.

## బీజాపూర్‌లో ముగ్గురు

# మావోయిస్టులు మృతి



బీజాపూర్ (ఛత్తీస్‌గఢ్) : ఛత్తీస్‌గఢ్‌లో యాంటీ నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతోంది. తాజాగా ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలోని కరేగుట్ట ప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు నక్సలైట్లు మృతి చెందారని పోలీసు అధికారులు గురువారం తెలిపారు. నక్సల్స్ ఏరివేత ఆపరేషన్ ఏప్రిల్ 21న ప్రారంభమైంది. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో నలుగురు మహిళలు సహా ఐదుగురు నక్సలైట్లు లొంగిపోయిన కొన్ని రోజుల తర్వాత ఈ ఆపరేషన్ ప్రారంభమైందని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి) తెలిపింది.


## జమ్మూ కాశ్మీర్ లో ఎన్‌కౌంటర్ - జవాన్ మృతి



జమ్మూ : జమ్మూ కాశ్మీర్‌లో భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ఒక ఆర్మీ జవాను మృతి చెందినట్లు గురువారం అధికారులు తెలిపారు. ఉధంపూర్ జిల్లాలో సెర్చ్ ఆపరేషన్ తరువాత ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఉగ్రవాదుల ఉనికిపై సమాచారం ఆధారంగా ప్రారంభించిన కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో దూదు-బసంత్‌గఢ్ ప్రాంతంలో కాల్పులు జరిగాయని వారు తెలిపారు. నిర్దిష్ట నిఘా సమాచారం ఆధారంగా ఉధంపూర్‌లోని బసంత్‌గఢ్ ప్రాంతంలో ఈరోజు జమ్మూ కాశ్మీర్ పోలీసులతో సంయుక్త ఆపరేషన్ ప్రారంభించామని వైట్ నైట్ కార్ప్స్ ఎక్స్ లో తెలిపింది. భద్రతా దళాలు, ఉగ్రవాదుల భీకర కాల్పులు జరిగాయని తెలిపారు. ఈ దాడిలో జవాన్ కు తీవ్ర గాయపడ్డారు. ఉత్తమ వైద్య ప్రయత్నాలు ఉన్నప్పటికీ మరణించారని ఆర్మీ తెలిపింది. ఘటన స్థలం నుండి చివరి నివేదికలు వచ్చినప్పుడు ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని వారు తెలిపారు.

## ముగిసిన అమెరికా ఉపాధ్యక్షుడు

# జె.డి.వాన్స్ భారత్ పర్యటన



న్యూఢిల్లీ : అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ భారత్ పర్యటన ముగిసింది. జె.డి. వాన్స్ తన భార్య, ముగ్గురు పిల్లలు గురువారం జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో వాషింగ్టన్‌కు బయలుదేరినట్లు అధికారులు గురువారం తెలిపారు. సోమవారం రాత్రి వాన్స్ కుటుంబం ఢిల్లీ నుండి జైపూర్ చేరుకుంది. మంగళవారం రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో దౌత్యవేత్తలు, మేధావులను ఉద్దేశించి అమెరికా- భారత్ సంబంధాలపై ప్రసంగించారు. అంతకు ముందు ఆయన కుటుంబసమేతంతగా అంబర్ కోటను సందర్శించారు. జైపూర్ చేరుకోవడానికి ముందు బుధవారం ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను కూడా సందర్శించారు. వాన్స్ సోమవారం ఢిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయ సందర్శనతో తన భారత పర్యటనను ప్రారంభించిన సంగతి తెలిసిందే. అంనతరం ప్రధాని మోడీతో సమావేశమయ్యారు.

## తిరుపతిలో పోలీసుల

# డ్రోన్ నిఘా వ్యవస్థ పటిష్టం





**అమరావతి ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆధ్యాత్మిక నగరంగా పేరొందిన తిరుపతి ఇప్పుడు సాంకేతికత వైపు అడుగులు వేస్తోంది. నగర శాంతిభద్రతల కోసం పోలీసులు నూతన మార్గాలు అన్వేషిస్తున్నారు. ఈ క్రమంలో రాత్రి వేళల్లో డ్రోన్‌లను వినియోగిస్తూ అనుమానాస్పద చట్టవ్యతిరేక కార్యకలాపాలపై నిఘా ఏర్పాటు చేస్తున్నారు. గంజాయి వినియోగం, పేకాట, బహిరంగ మద్యం సేవ, నిర్మానుష్య ప్రాంతాల్లో అనుమానాస్పద కదలికలు వంటి సంఘటనలపై ఈ డ్రోన్లు పక్కాగా కళ్లేసే పనిలో ఉన్నాయి. ముఖ్యంగా రైల్వే ట్రాక్‌లు, శివార్ల ప్రాంతాల్లో డ్రోన్ నిఘా కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. ఇవన్నీ రాష్ట్రంలోనే తొలిసారిగా అమలవుతున్న పథకాల్లో ఒకటి. తిరుపతిలో మాట్రిక్స్ ఫోర్ థర్మల్ డ్రోన్‌లు రాత్రి గస్తీకి ప్రత్యేకంగా వినియోగంలోకి వచ్చాయి. ఈ డ్రోన్లు గాల్లోంచి క్రమంగా నగరాన్ని పరిశీలిస్తూ, ఏ చిన్న అనుమానాస్పద కదలికను అయినా వెంటనే గుర్తించగలవు. అర్ధరాత్రి తరువాత అనవసరంగా రోడ్లపై తిరుగుతూ యువత విన్యాసాలు చేయడం, బైక్ రాషింగ్ వంటి ఘటనలపై పోలీసులు చకచకా స్పందిస్తున్నారు. డ్రోన్ల సాయంతో వారు ఉన్నదేక్కడో ముందుగానే కనిపెట్టుకుని, వారిని అదుపులోకి తీసుకుంటున్నారు. డ్రోన్ల వల్ల మారుమూల ప్రాంతాలకైనా త్వరగా చేరవచ్చు. పోలీసుల సమయాన్ని, శ్రమను ఆదా చేయడమే కాక, నేరాలపై కట్టడి సులభంగా సాధ్యమవుతోంది. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ మీడియాకు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ సహకారంతో మరో ఐదు డ్రోన్లు అదనంగా సమకూర్చుకున్నామని తెలిపారు. ఇవి ఇప్పుడు ట్రాఫిక్ నియంత్రణలోనూ ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. డ్రోన్ల నిఘా వల్ల నేరగాళ్లలో భయం నెలకొందట. ఎక్కడి నుంచైనా పోలీసులు కనిపించేలా మారిందని ప్రజలు చెబుతున్నారు. దాంతో నగరంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. పోలీసుల ఈ కొత్త ప్రయత్నం ప్రజల మద్దతును పొందుతోంది. సాంకేతికత ఉపయోగించి ప్రజలకు భద్రత కల్పించడంలో ఇది గొప్ప ముందడుగు. రాత్రివేళల్లో సున్నితంగా నిఘా పెట్టే ఈ డ్రోన్లు, నగర ప్రజల నిద్రను భద్రంగా చేస్తుంటే పోలీసుల పని మరింత సమర్థవంతంగా మారుతోంది. ఇలాంటి మోడల్‌ను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. తిరుపతి డ్రోన్ పోలీసింగ్ ఇప్పుడు దేశం మొత్తానికి ఒక ఆదర్శంగా మారుతోంది.

## నిఘా వైఫల్యం, భద్రతా లోపంపై

# విచారణ చేపట్టాలి

**న్యూఢిల్లీ ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**




జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడిఉగ్రవాద దాడిని కాంగ్రెస్ ఖండించింది. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ ఘటనలో నిఘా వైఫల్యం, భద్రతాలోపంపై దర్యాప్తు చేపట్టాలని కాంగ్రెస్ పేర్కొంది. ఈ ఘటనను వినియోగించుకుంటూ మత ఘర్షణలు వ్యాప్తి చేసున్త బిజెపిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని పేర్కొంది. పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది పర్యాటకులు మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. గురువారం న్యూ ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సమావేశమైంది. ఈ దాడిని ఖండిస్తూ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ నేత కె.సి. వేణుగోపాల్ హాజరయ్యారు. పాకిస్తాన్ చేసిన పిరికి, ప్రణాళికాబద్ధమైన ఉగ్ర చర్య మన గణతంత్ర విలువలపై ప్రత్యక్ష దాడి . దేశవ్యాప్తంగా భావోద్వేగాలను రెచ్చగొట్టడానికి హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారు. అని సిడబ్ల్యుసి తీర్మానం పేర్కొంది. ఈ ఘటనను బిజెపి అధికారిక మరియు పరోక్ష మార్గాల (సోషల్‌మీడియా) ద్వారా అసమ్మతి, అపనమ్మకం, మత ఘర్షణలు వ్యాపించేందుకు వినియోగించుకుంటోందని మండిపడింది. ఈ రెచ్చగొట్టే చర్యల దృష్ట్యా ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. "పహల్గాం అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ప్రాంతం. ఇక్కడ మూడంచెల భద్రత ఉంటుంది. కేంద్ర హోంశాఖ పరిధిలోని కేంద్ర పాలిత ప్రాంతంలో ఇటువంటి దాడికి దారితీసిన నిఘా వైఫల్యం, భద్రతా లోపాలపై సమగ్ర విశ్లేషణ నిర్వహించడం అత్యవసరం. విస్తృత ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ ప్రశ్నలను లేవనెత్తాల్సి వుంది. దారుణంగా జీవితాలను నాశనం చేసిన కుటుంబాలకు నిజంగా న్యాయం జరిగే ఏకైక మార్గం ఇదే " అని తీర్మానంలో పేర్కొంది. భారతదేశ సమగ్రతను నిలబెట్టేందుకు, పర్యాటకులను రక్షించడానికి నిస్వార్థంగా ప్రయత్నించి అమరులైన స్థానిక గుర్రపుస్వారీ వ్యక్తి, టూరిస్ట్ గైడ్‌లకు సిడబ్ల్యుసి నివాళులర్పించింది.

# పాకిస్థాన్ రేంజర్ల అదుపులో బిఎస్ఎఫ్ జవాన్

న్యూఢిల్లీ : బిఎస్ఎఫ్ జవానును పాకిస్థాన్ రేంజర్లు అదుపులోకి తీసుకున్నట్లు అధికారిక వర్గాలు గురువారం ప్రకటించాయి. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ సమీపంలో ప్రమాదశాత్తు అంతర్జాతీయ సరిహద్దును దాటారని, బుధవారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగినట్లు పేర్కొన్నాయి. ఫెన్సింగ్‌కు సమీపంలో స్థానిక రైతులకు భద్రత కల్పిస్తున్న సమయంలో అనుకోకుడా పాకిస్థాన్ భూభాగంలోకి అడుగుపెట్టాడని తెలిపాయి. బిఎస్ఎఫ్, పాకిస్థాన్ రేంజర్స్ సీనియర్ అధికారుల మధ్య చర్చలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నాయి. సమస్యను సామరస్యంగా పరిష్కరించే అంశాన్ని పరిశీలిస్తున్నారని ఆ వర్గాలు వెల్లడించాయి.






డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com
శుక్రవారం 25 ఏప్రిల్ 2025

## స్థానిక స్వపరిపాలనను అందించేది పంచాయతీ రాజ్ వ్యవస్థ

### సర్పంచ్ అరుణ కుమారి

### కామనగరువులో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం....




**అమలాపురం, ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రజలకు స్థానిక స్వపరిపాలనను అందించేది పంచాయతీ రాజ్ వ్యవస్థ అని కామనగరువు గ్రామ పంచాయతీ సర్పంచ్ నక్క అరుణ కుమారి అన్నారు. కామనగరువు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నక్క అరుణ కుమారి అధ్యక్షతన పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన గ్రామసభ సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ 1993 ఏప్రిల్ 24 నుండి అమలులోకి వచ్చిన 1992 రాజ్యాంగ (73వ సవరణ) చట్టం, గుర్తుగా దీనిని నిర్వహిస్తున్నారని, పంచాయతీ గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థని దీనినే స్థానిక స్వపరిపాలనా సంస్థల వ్యవస్థ, పంచాయతీరాజ్ వ్యవస్థ అని కూడా అంటారన్నారు.గ్రామ రాజ్యం ద్వారా రామరాజ్యం ఏర్పాటు చేయాలని గాంధీజీ కలలు కన్నారని, ఆయన దృష్టిలో ప్రతి గ్రామపంచాయతీ ఒక చిన్న గణతంత్ర రాజ్యం దేశాభివృద్ధికి మూలం గ్రామాభివృద్ధే అందువల్ల గ్రామాభ్యుదయానికి గ్రామపంచాయితీల ఏర్పాటు, వాటికి విస్తృత అధికారాలు ఇవ్వడానికి రాజ్యాంగం ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామాల అభివృద్ధికి ఆ గ్రామ ప్రజలే పాటుపడటానికి వీలు కల్పించారన్నారు. 73వ రాజ్యాంగ సవరణకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1994లో కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని చేసింది. ప్రస్తుత వ్యవస్థ దీనికి అనుగుణంగా ఉందన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ రాష్ట్రాల మంత్రిత్వ శాఖలతో దీనికి సంబంధించిన కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఏప్రిల్ 24ను పంచాయతీరాజ్ దినోత్సవంగా పాటిస్తున్నారు. దాదాపు 30 లక్షల మంది ప్రజాప్రతినిధులతో నడుస్తున్న పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రధానంగా మన గ్రామాలకు ఇది వెన్నెముకగా పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్ఎస్ఎస్ సూరపరాజు, వార్డు సభ్యులు, ఆదినారాయణ, పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు జాతీయ ఉపాధి హామీ కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## అల్లవరంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు...





**అల్లవరం, ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అల్లవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు మండల అభివృద్ధి అధికారి బి. కృష్ణమోహన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అల్లవరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు యిళ్ళ శేషగిరిరావు అధ్యక్షతన జరిగింది. సభ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ రాజ్ శాఖ ప్రముఖ పాత్ర వహిస్తుందని అటువంటి ఈ రోజున పంచాయతీ దినోత్సవం జరుపుకోవడం సంతోషాన్నిస్తుందని పంచాయతీరాజ్ ఉద్యోగస్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండలం ఎంపీటీసీ సభ్యులు నిచ్చెనకోళ్ళ మౌనిక వరలక్ష్మి, తిక్క శేషుబాబు, గ్రామపంచాయతీ సర్పంచులు డిప్యూటీ ఎంపీడీవో నాగేంద్ర, మండల పరిషత్ ఏఓ లక్ష్మణరావు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ స్వామి పంచాయతీరాజ్ జె. ఈ. ఫకీర్ , సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు డిజిటల్ అసిస్టెంట్లు ఎంజీఎన్ఆర్ఎస్ సిబ్బంది మరియు మండలపరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తుమ్మపాల నైనిక మెహర్ ను అభినందించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం


**అమలాపురం, ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



అమలాపురం పట్టణంలోని బాలికలు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో 106 మంది పరీక్షల్లో పాల్గొనగా తుమ్మపాల నైనిక మెహర్ 600 గాను 579 మార్కులను సాధించి బాలికలు ఉన్నత పాఠశాలలో ప్రథమ స్థానాన్ని సాధించినందుకు స్కూల్ యాజమాన్యం అభినందనలు వర్షం కురిపించారు. ఈ స్కూల్ నుండి నైనిక సోదరి సాయి సింధుజ పదో తరగతి పరీక్షల్లో టెన్ బై టెన్ విజయం సాధించి సీఏ విద్యను పూర్తి చేస్తుందని అదేవిధంగా నైనిక మెహర్ కూడా ఉన్నత విద్యను అభ్యసించాలని పాఠశాల యజమాన్యం అభినందించి చిరు సత్కారం చేశారు.

## పెహల్ గామ్ ఉగ్రదాడి పాశవిక చర్య

### - కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు




**కొత్తపేట ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

జమ్ము కాశ్మీర్ లోని పెహల్ గామ్ లో ఉగ్రవాదులు అమాయకులైన 28 మంది పర్యాటకుల ప్రాణాలు తీయడం పాశవికం, అమానుషం అని అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం వాడపాలెంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ముందుగా సంతాప సభ నిర్వహించి మృతులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్థాన్ ప్రోద్భలంతో రెచ్చిపోతున్న ఉగ్రవాదుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విహార యాత్రకు వెళ్ళిన అన్నెం పున్నెం ఎరుగని పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపి ప్రాణాలు తీయడం చాలా బాధాకరం అన్నారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులతో పాటు 28 మృతి చెందారని, వారిలో మన రాష్ట్రానికి చెందిన ఒకరు ఉన్నారని అన్నారు. ఉగ్రవాదాన్ని తరిమికొట్టి, మృతుల కుటుంబాలకు ఎన్డీయే ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. దాడిలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ మృతుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సత్యానందరావు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరి అమ్మవారికి 250 గ్రాముల వెండి అందజేత

**భీమవరం ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



భీమవరం మెంటేవారి తోటలోని శ్రీవిజయ కనకదుర్గ శ్రీచక్ర సహిత బాల త్రిపుర సుందరి అమ్మవారి వెండి పీఠానికి దాతలు250 గ్రాముల వెండిని విరాళాలు అందించారు. గురువారం పట్టణానికి చెందిన కూనపరెడ్డి హృషికేష్, పూర్ణకళ దంపతులు 250 గ్రాముల వెండిని విరాళంగా ఆలయ ఆలయ అభివృద్ధి కమిటీకి అందించారు. ఆలయ అర్చకులు పూజలు చేసి దాతలకు అమ్మవారి చిత్రపటాన్ని అందించి సత్కరించారు. అమ్మవారి వెండి పీఠానికి దాతలు ముందుకు వచ్చిన విరాళాలు అందిస్తున్నారని వారికి ఆలయ కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలుతున్నామని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

## పహల్ గామ్‌లో ఉగ్రవాదుల దాడి హేయం

### - టీటీడీ యువనేత బండారు సంజీవ్



**రావులపాలెం ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆహ్లాదకరంగా ఉండే కశ్మీర్ లో అల్లకల్లోలం సృష్టించిన ఉగ్రవాదుల దాడి హేయమైనదని టీడీపీ యువనేత బండారు సంజీవ్ అన్నారు. పహవ్ గామ్ లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ రావులపాలెంలో జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు చేపట్టిన దీక్ష శిబిరాన్ని సంజీవ్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్రవాద నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సంజీవ్ కోరారు.




## బోడసకుర్రులో ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవం....

**అల్లవరం, ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

బోడసకుర్రు గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన " జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.యస్.యస్.కృష్ణ మోహన్ పాల్గొని గ్రామ ప్రజలకు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అడపా వెంకటేశ్వరావు, వార్డు సభ్యులు చింతం శ్రీనివాస్, అడపా శ్రీనివాస్, ఒలేటి పరమేష్, ఎ.వి నాగేశ్వరావు, గ్రామ పెద్దలు ముత్యాల బాబీ, రొక్కాల నాగేశ్వరావు, రోళ్ల శ్రీనివాస్, దొమ్మేటి రాధాకృష్ణ, గ్రామ ప్రజలు, పంచాయతీ కార్యదర్శి బి.ఆదిశంకరం, వీఆర్వో చిట్టిబాబు.., ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్వాడి టీచర్లు, హెల్త్ సిబ్బంది.., సచివాలయ ఉద్యోగులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈతకోటలో వైభవంగా గ్రామ దేవతల తీర్థ మహోత్సవం



**రావులపాలెం ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో గ్రామ దేవతలు శ్రీ ఎరిణమ్మ తల్లి, శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మ వార్ల తీర్థ మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. అలాగే ఎరిణమ్మ తల్లి ఆలయ మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని భారీ అన్న సమారాధన నిర్వహించారు. అమ్మ వార్లను కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్, రావులపాలెం రూరల్ సిఐ సి.హెచ్.విద్యాసాగర్, కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు దర్శించుకున్నారు. అమ్మవార్లకు పసుపు, కుంకమ, చీర, రవిక, గాజులను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న బండారు సంజీవ్





**ఆత్రేయపురం ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

: కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని గురువారం టీడీపీ యువనేత బండారు సంజీవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం దేవస్థానం కార్యనిర్వహణాధికారి డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో అర్చకులు వేదాశీర్వచనం చేసారు. ఆయన వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అలాగే రావులపాలెం మండలం ఈతకోట గ్రామ దేవత ఎరిణమ్మ తల్లి, పోలేరమ్మ తల్లి తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకుని సంజీవ్ అమ్మ వార్లను దర్శించుకున్నారు. అనంతరం అన్న సమారాధనలో పాల్గొన్నారు

## కిమ్స్ హాస్పిటల్ లో ఫోక్స్ చట్టంపై అవగాహన




రాజమహేంద్రవరం, ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

పనిచేసే ప్రదేశాల్లో మహిళలకు , యువతలకు ఎదురయ్యే లైంగిక వేధింపుల పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫోక్స్ చట్టంపై చెందిన సెంట్రల్ జోన్ పోలీసులు అవగాహన కల్పించారు. ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం కిమ్స్ హాస్పిటల్ లో సౌత్ జోన్ డిఎస్పి భవ్య కిషోర్ ఆధ్వర్యంలో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్కె అమీనా బేగం బొల్లినేని ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది చేత శక్తి యాప్ ను డౌన్లోడ్ చేయించారు. ఈ సందర్భంగా డిఎస్పి భవ్య కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వం బాలికలు మహిళల భద్రత పట్ల అప్రమత్తంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో త్రీ టవును ఎస్ఐ రామకృష్ణ పాల్గొన్నారు

## సంప్రదాయ బద్దంగా సుదర్శన సహిత భూ వరాహ లక్ష్మినరసింహ హెూమం



భీమవరం, ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీవెంకటేశ్వర స్వామివారి 14వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సంప్రదాయబద్దంగా సుదర్శన సహిత భూ వరాహ లక్ష్మినరసింహ హెూమం నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు కంతేటి వెంకటరాజు పర్యవేక్షణలో గాదిరాజు శ్రీహరిరాజు, లావణ్య దంపతులచే అర్చకులు శ్రీనివాస చార్యులు శ్రీవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేద మంత్రాలతో సుదర్శన సహిత భూ వరాహ లక్ష్మినరసింహ హెూమం నిర్వహించారు. వందలాది మంది మహిళలు హెూమ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మందిర కార్యదర్శి కుక్కల బాల, సరిపడకల రామారావు, జానపాటి మధు, పెన్నడ శ్రీను, కడలి వెంకటేశ్వరరావు, అల్లు రామారావు, కడలి ఫణి కుమార్, అల్లం రమేష్, నళిని మోహన్, ఏడిద త్రిమూర్తులు, పద్మావతి మహిళా పారాయణం బృందం పాల్గొన్నారు.

## భీమవరంలో యాంకర్ అనసూయ సందడి

### కేకే స్టోర్ ను ప్రారంభించిన సినీనటి అనసూయ





భీమవరం, ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భీమవరంలో సినీనటి అనసూయ సందడి చేశారు. గురువారం భీమవరం పీపీ రోడ్డులోని కేకే స్టోర్ వస్త్ర దుకాణాన్ని అనసూయ ప్రారంభించారు. అనసూయ ను చూసేందుకు భారీగా అభిమానులు తరలివచ్చారు. భీమవరం చాలా సార్లు వచ్చానని, ఇక్కడ అభిమానం ఎప్పటికీ మరవలేనని, ఎన్నిసార్లు అయినా భీమవరం వస్తానని అనసూయ అన్నారు. కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ సతీమణి దేవి, స్టోర్ మేనేజర్లు కిషోర్, కేవీస్ ఆర్, కిరణ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండండి.

### తల్లిదండ్రులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచన.లి

ఏలూరు, ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లల పట్ల తమ తల్లిదండ్రులు పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని అమ్మమ్మ, తాతయ్యల ఇళ్లకు పిల్లలను పంపించే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ తెలిపారు. సహజంగానే పిల్లల్లో వాగులు, చెరువులు, కాలువలు వంటి నీటివనరుల్లో ఈత కొట్టాలనే కోరిక ఉంటుందని, నీటివనరులకు పిల్లలను దూరంగా ఉంచాలని, అవసరమైతే భద్రత ఏర్పాట్లు కలిగిన స్విమ్మింగ్ పూల్ కి తీసుకువెళ్లి పిల్లలు కోరిక తీర్చాలని ఎంపీ సూచించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున సాధ్యమైనంత వరకు పగటిపూట పిల్లలను బయటకు పంపవద్దని, తప్పనిసరైతే వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ పేర్కొన్నారు. వేసవి సెలవులు వృధా చేయకుండా సద్వినియోగం చేసుకునే దిశగా పిల్లలకు మార్గనిర్దేశం చేయాలని ఎంపీ తెలిపారు. వినోదంతో కూడిన విజ్ఞానం పెంపొందించడానికి పిల్లల అభీష్టం మేరకు స్పోర్ట్స్ అండ్ గేమ్స్, సంప్రదాయ నృత్యాలు, చదరంగం, స్విమ్మింగ్ వంటి వాటిలో శిక్షణ ఇప్పించాలని ఎంపీ సూచించారు. పిల్లల్లో దాగివున్న వ్యక్తిగత నైపుణ్యాలను వెలికితీసేందుకు కూడా వేసవి సెలవులు దోహదం చేస్తాయని, ఆ దిశగా తల్లిదండ్రులు దృష్టి సారించాలని ఎంపీ తెలిపారు.

**భద్రత చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు ఎంపీ లేఖ**

వేసవి సెలవుల నేపథ్యంలో చెరువులు, వాగులు, కాలువల్లో ఈత కొట్టేందుకు పిల్లలు వెళ్లే అవకాశం ఉన్నందున నీటి వనరుల వద్ద భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్విని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఈ మేరకు కలెక్టర్ వెట్రిసెల్వికి ఎంపీ మహేష్ కుమార్ లేఖ రాశారు. నీటి వనరుల వద్ద సచివాలయ సిబ్బంది, గ్రామస్థాయిలో పనిచేసే ఉద్యోగులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని లేఖలో పేర్కొన్నారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల సేవలు వినియోగించుకోవాలని ఎంపీ సూచించారు.

### ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం

## స్ఫూర్తిదాయకం

### అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబానికి రూ 10 వేలు సహకారం అందించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం, ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆపదలో ఉన్నవారికి తోటివారికి సహాయం చేయడం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తోలేరు గ్రామానికి చెందిన జన సైనికులు గన్నాబత్తుల అమ్మిరాజు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై స్పందించిన భీమవరం జాతీయ కాపు సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు యర్రంశెట్టి శివకృష్ణ ఆధ్వర్యంలో రూ 10 వేలు సహకారాన్ని ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించారు. సంఘ సభ్యులు మాట్లాడుతూ అమ్మిరాజు కుటుంబానికి అండగా ఉంటామన్నారు. జడ్డు శ్రీనివాసరావు, కొప్పినిడి భాస్కరరావు, పాపోలు ఆంజనేయులు, యర్రంశెట్టి శ్రీనివాస్ రావు, పిసిని సంతోష్ కుమార్, సర్పంచ్ యర్రంశెట్టి నాగసాయి, తిరుమల బలరామకృష్ణ, జీవిఐటి అప్పారావు, పిసిని రమణమ్మ, యర్రంశెట్టి బ్రహ్మజీ, కొట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సింహగిరిపై చందనం అరగతీత

### శాస్త్రోక్తంగా సింహాద్రినాధునికి ప్రత్యేక పూజలు

**తొలి గంధాన్ని స్వామి పాదాల వద్ద ఉంచిన ప్రధానార్చాకులు**


**తొలి చందన అరగతీత కార్యక్రమంలో ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు**

**కార్యనిర్వహణాధికారి సుబ్బారావు నేతృత్వంలో చందన అరగతీత ప్రారంభం**



సింహాచలం,ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఉత్తరాంధ్ర అరాద్య దైవమైన శ్రీ వరహ లక్ష్మినృసింహస్వామి కి గురువారం చైత్ర బహుళ ఏకాదశినాడు ఇ.ఓ.సుబ్బారావు నేత్రుత్వంలో చందనం అరగతీత కార్యక్రమం ప్రారంభించారు . తొలిగా ఆలయ ప్రధానర్చకులు గొడవర్తి శ్రీనివాసచార్యులు చందనం అరగతీత కార్యక్రమం నిర్వహించారు . అరగతీసిన తొలి చందనాన్ని ప్రధానార్చకులు శిరస్సుపై పళ్లెంలో గంధం చెక్క , గంధం ఉంచి బేడా ప్రదక్షిణ నిర్వహించారు . నాదస్వర వాయిద్య మేళతాలాలతో గంధాన్ని స్వామివారి పాదాల చెంత ఉంచి ప్రేత్యేక పూజలు జరిపారు . అక్కడనుండి నేరుగా గంథం అరగతీత కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో శాసనభ్యులు గణబాబు , ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ , అలంకారి కరి సీతారామచార్యులు , ప్రధానార్చకులు రమణమూర్తి , అర్చక స్వాములు రాజీవ్ , మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గంట్ల శ్రీనుబాబు , వేదపండితులు , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శన భాగ్యన్ని భక్తులకు కల్పించారు .



# ఉగ్ర దాడులను ఖండిస్తూ క్రొవ్వత్తులతో నిరసన..



**గోపాలపట్నం, ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కశ్మీర్లో జరిగిన ఉగ్రదాడులను ఖండిస్తూ బుధవారం సాయంత్రం విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధి గోపాలపట్నం జెడ్ పీహెచ్ పాఠశాల ఆవరణలో ప్రభుత్వ విప్ స్థానిక శాసనసభ్యులు గణబాబు ఆధ్వర్యంలో క్రొవ్వత్తులతో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ఉగ్రవాదులు జమ్మూ కాశ్మీర్లో అమాయకమైన ప్రజలను, పర్యాటకులను వెంటాడి మరీ వారిపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపి వారిని హతమార్చడం దుర్మార్గమన్నారు. భారతదేశంలో ఎన్ డీఏ ప్రభుత్వం ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఉగ్రవాదులుపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆ ప్రాంతంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పేలోపే ఈ సంఘటన యావత్ భారతదేశ పౌరులను తీవ్రంగా కలిచివేసిందన్నారు. మృతి చెందిన వారిలో విశాఖ నగర వాసి జే చంద్రమౌళికి నివాళులు తెలుపుతూ అతని కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ – 8 కమీషనర్ హేమలత, 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడీ రమణ తదితరులతో పాటు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# పదిలో మెరిసిన మట్టిలో మాణిక్యాలు..



**విశాఖపట్నంఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధి పారిశ్రామిక ప్రాంతంలో గల జీవీఎంసీ పాఠశాలలలో విద్యనభ్యశిస్తున్న విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు ధీటుగా ఉత్తమ ఫలితాలను సాధించి పలువురు మన్ననలు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో 62వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో నివాసం ఉంటున్న టి ఎన్ రాజు లక్ష్మి దంపతుల కుమార్తె టి జ్ఞానశిరీషా ప్రకాష్ నగర్ జీవీఎంసీ హైస్కూల్లో పదవ తరగతి చదువుతుంది. బుధవారం వెల్లడైన పది ఫలితాలలో ఆమె 572 మార్కులు సాధించింది. దీంతో పలువురు శిరీషాను అభినందించారు.

# నిషేధిత ప్లాస్టిక్‌ను విక్రయిస్తే కఠిన చర్యలు

▶▶ శానిటరీ ఇనిస్పెక్టర్ రమేష్



**విశాఖపట్నం, ,ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పర్యావరణానికి హాని కలిగించే 120 మైక్రోన్ కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ ను విక్రయించినా, వినియోగించినా అటువంటి వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని 61వ వార్డు శానిటరీ ఇనిస్పెక్టర్ రమేష్ దుకాణదారులను హెచ్చరించారు. గురువారం వార్డు పరిధిలో గల మల్కాపురం, వెంకన్నపాలెం, ప్రకాష్ నగర్, రామక్రిష్ణాపురం, జనతాకాలనీ తదితర ప్రాంతాలలో ఉన్న దుకాణాలలో విస్తృత తణిఖీలు నిర్వహించి సుమారు 12 కేజీల నిషేధిత ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రమేష్ మాట్లాడుతూ నిషేధిత ప్లాస్టిక్ పై ఎప్పటికప్పుడు పలు రూపాలలో అవగాహన కల్పిస్తున్నా కొంతమంది వ్యాపారులలో ఎటువంటి మార్పులు రావడం లేదని ఇక నుండి ప్రతీరోజు నిషేధిత ప్లాస్టిక్ పై తణిఖీలు జరుపనున్నామని ఆయా తణిఖీలలో మరలా నిషేధిత ప్లాస్టిక్ ను గుర్తిస్తే ఆయా దుకాణాలను సీజ్ చేయడంతో పాటు వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన వ్యాపారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ శానిటరీ సెక్రటరీలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

**దుకాణదారులంతా ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలి...**

దుకాణదారులంతా జీవీఎంసీ జారీ చేసే ట్రేడ్ లైసెన్స్ లు కలిగి ఉండాలని ఇనిస్పెక్టర్ రమేష్ వ్యాపారులకు సూచించారు. కొన్ని దుకాణాలు ఇప్పటికీ ట్రేడ్ లైసెన్స్ లు లేకుండా నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ప్రతీ దుకాణదారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకొని తమ తమ వ్యాపారాలు చేసుకోవాలని ట్రేడ్ లైసెన్స్ లేకపోయిన వారు, రెన్యువల్ సమయం అయిపోయిన వారు వ్యాపారాలు నిర్వహిస్తే అటువంటి దుకాణాలను సీజ్ చేయడంతో పాటు వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. ట్రేడ్ లైసెన్స్ పొందేందుకు తమ సమీపంలో గల సచివాలయంలో సంప్రదించాలని ఆయన వ్యాపారులకు సూచించారు.

# ఘనంగా దినకర్ జన్మదిన వేడుకలు..

**గాజువాక, ఏప్రిల్ 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పారిశ్రామిక ప్రాంతం కూటమి పార్టీల కో – ఆర్డినేటర్ విశ్వనాధుల దినకర్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ గణబాబు దినకర్ తో కేట్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అతి జాప్యంతో అదృశ్యమైన న్యాయం!

**ఇటీవల ఒక న్యాయ, చట్ట సంబంధమైన వార్తల వెబ్ సైట్‌లో ఒక ఆశ్చర్యకరమైన వార్తా కథనం కనబడింది. సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ పీవీ సంజయ్ కుమార్‌ల ధర్మాసనం ముందు, తన కక్షిదారు చనిపోయాడనీ, ఆ కేసులో నిందితులుగా ఉన్న ఇరవై ఆరు మందీ చనిపోయారనీ ఒక న్యాయవాది చెప్పారు. అవి ప్రతీకార హత్యలేమీ కావు, సహజ మరణాలు. ఈ దేశంలో సామాజిక వ్యవస్థ గురించీ, న్యాయవ్యవస్థ గురించీ ఎన్నో పాఠాలు చెప్పగల నేరమూ–శిక్షా కథ ఇది.**



బిహార్ లోని అర్వాల్ జిల్లా లక్ష్మణ్ పూర్ బాతే అనే గ్రామంలో 1997 డిసెంబర్ 1న నరసంహారం జరిగింది. రాజధాని పట్నాకు తొంభై కి.మీ. దూరంలో సోన్ నదీ తీరగ్రామం లక్ష్మణ్ పూర్ బాతే. అప్పుడు ఆ ప్రాంతంలో ఎన్నో అరాచకాలకూ, హత్యాకాండలకూ పాల్పడిన రణ వీర్ సేన అనే అగ్రవర్ణాల సేన ఆ గ్రామంలోని దళితుల ఇళ్ల మీద దాడి చేసి చిన్నారి పిల్లలు, స్త్రీలతో సహా 58 మందిని ఊచకోత కోసింది. హతులలో ఒక ఏడాది పసిపాప, ఒక గర్భిణి కూడా ఉన్నారు. నదికి అవతలి ఒడ్డు నుంచి రాత్రి పదకొండు గంటలకు పడవలలో వచ్చి దళిత వాడలో ఇళ్ల తలుపులు విరగ్గొట్టి, లోపలికి చొరబడి, పడుకున్నవాళ్లను పడుకున్నట్టే కాల్చి చంపారు. మూడు గంటల పాటు జరిగిన మారణకాండలో యువతుల మీద అత్యాచారాలు చేసి చంపేశారు. తర్వాత అక్కడికి వెళ్లిన పోలీసులకు అత్యాచారానికి గురైన ఐదుగురు బాలికల నగ్న మృతదేహాలు కనిపించాయి. ఈ నరసంహారం సాగించి, తిరిగి అదే పడవలలో నది దాటిన హంతకులు సాక్ష్యాధారాలు లేకుండా చేయడానికి తమను నది దాటించిన ఇద్దరు పడవవాళ్ల గొంతులు కోసి చంపేశారు.

అప్పటి రాష్ట్రపతి కేఆర్ నారాయణన్ 'దేశానికి సిగ్గు చేటు' అని అభివర్ణించిన ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనానికి దారి తీసింది. ఈ మారణకాండ కారణాలు, పూర్వరంగం ఏమైనప్పటికీ, తర్వాత జరిగిన న్యాయ విచారణా ప్రక్రియ ఆశ్చర్యకరమైన మలుపులు తిరిగింది. జహనాబాద్ జిల్లా సెషన్స్ కోర్టులో జరగవలసిన ఈ విచారణను పట్నా హైకోర్టు ఆదేశాల మేరకు 1999 అక్టోబర్‌లో పట్నాకు బదిలీ చేశారు. తొమ్మిది సంవత్సరాల సుదీర్ఘ విచారణ తర్వాత 2008 డిసెంబర్‌లో 46 మంది రణవీర్ సేన కార్యకర్తల మీద నేరారోపణలు నమోదయ్యాయి. రెండు సంవత్సరాల తర్వాత 2010 ఏప్రిల్ 7న పట్నా అదనపు జిల్లా సెషన్స్ జడ్జి విజయ్ ప్రకాష్ మిశ్రా నిందితులలో 16 మందికి మరణశిక్ష, 10 మందికి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. ఈ హత్యాకాండ 'పౌర సమాజం మీద మచ్చ' అనీ, 'పాశవికత్వంలో అరుదైన వాటిలోకెల్లా అరుదైనది' అనీ తీర్పులో రాశారు.

శిక్షితులు అప్పీలుకు వెళ్లగా పట్నా హైకోర్టు జస్టిస్ వీఎన్ సిన్హా, జస్టిస్ ఏకే లాల్ ద్విసభ్య 'ధర్మాసనం' 2013 అక్టోబర్ 9న 'సరైన సాక్ష్యాధారాలు లేని కారణంగా' శిక్షలన్నిటినీ కొట్టివేసింది. ఇంత అన్యాయమైన హైకోర్టు తీర్పు వార్త ప్రధాన స్రవంతి పత్రికలకు పట్టనే లేదు. యాభై ఎనిమిది మందిని హత్య చేసి, కింది కోర్టులో నేరం రుజువై తీవ్రమైన శిక్షలు కూడా పడిన నేరస్థులను, అలా సాక్ష్యాధారాలు లేవంటూ వదిలివేసిన దుర్మార్గమైన వార్త కన్నా ఆ రోజే క్రికెట్ నుంచి విరమించుకుంటున్నానని సచిన్ టెండూల్కర్ చేసిన ప్రకటన పెద్ద వార్త అయింది! హైకోర్టు తీర్పును బిహార్ ప్రభుత్వమూ, బిహార్‌లోని రాజకీయ పార్టీలన్నీ తప్పు పట్టాయి. ఈ తీర్పును ఎంత మాత్రమూ అంగీకరించడానికి వీలు లేదని, తీర్పును సమీక్షించమని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లాలని బిహార్ రాజకీయ పార్టీలు కోరాయి.

పట్నా హైకోర్టు తీర్పును సమీక్షించి, కొట్టివేయాలని, మారణకాండ దోషులకు కఠిన శిక్షలు వేయాలని రాష్ట్ర ప్రభుత్వం 2013 డిసెంబర్‌లో సుప్రీంకోర్టును అభ్యర్థించింది. 2014 జనవరి 13న సుప్రీంకోర్టు కేసు నమోదు చేసుకుని నోటీసులు పంపింది. నాలుగు సంవత్సరాల తర్వాత 2018, 2019లలో కాస్త విచారణ జరిగి, కేసు మౌలిక దస్తావేజులు, అదనపు పత్రాలు పంపమని కింది కోర్టులను ఆదేశించడంలోనే సమయం గడిచిపోయింది. 2023 ఒక్క సంవత్సరంలోనే ఎటువంటి వాదనలు, విచా రణ జరగకుండా ఆరుసార్లు వాయిదాలు పడ్డాయి. ఈ మధ్యలో కొందరు నిందితులు మరణించారని న్యాయ వాదులు సుప్రీంకోర్టు దృష్టికి తెస్తూనే ఉన్నారు. 2025 జనవరి 1 నాటికి ఇరవై ఆరు మందిలో ఐదుగురు మర ణించారని నమోదయింది. పన్నెండేళ్లుగా వాయిదాలు పడుతూ నత్తనడకలతో సాగుతూ సాగుతూ వచ్చిన ఆ కేసులో 2025 ఏప్రిల్ 3న ఒక నిందితుడి తరఫున వాదిస్తున్న న్యాయవాది 'ఇరవై ఆరు మంది నిందితులూ మరణించారని ధర్మాసనానికి తెలియజేస్తున్నాం' అన్నారు. వాస్తవ స్థితి ఏమిటో చెప్పాలని ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చిన ధర్మాసనం కేసును మళ్లీ వాయిదా వేసింది.

ఆలస్యం చేయడమంటే న్యాయాన్ని నిరాకరించినట్టే అనే నానుడిని నిజం చేస్తూ మన న్యాయవ్యవస్థ సాచివేత ద్వారా న్యాయాన్ని నిరాకరిస్తున్న తీరు ఇది! ఇప్పుడు నడుస్తున్న మందకొడి వేగంతోనే నేర విచారణలు సాగుతూ పోతే దేశంలో ఆ నాటికి న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్న కేసులన్నీ పూర్తి కావడానికి 324 సంవత్సరాలు పడుతుందని 2018లో నీతి ఆయోగ్ ఒక వ్యూహ పత్రంలో నిర్ధారించింది. ఆ నాటికి దేశం మొత్తం మీద పెండింగ్‌లో ఉన్న కేసులు రెండు కోట్ల తొంభై లక్షలు కాగా, 2025 జనవరి నాటికి ఆ సంఖ్య ఐదు కోట్ల ఇరవై లక్షలకు చేరింది. నీతి ఆయోగ్ అంచనా ప్రకారమే చూస్తే, ప్రస్తుత పెండింగ్ కేసులు పూర్తి కావడానికి 580 సంవత్సరాలు పడుతుంది!! అప్పటికి వాదులూ ఉండరు, ప్రతి వాదులూ ఉండరు. అటు, ఇటు వాదించే న్యాయ వాదులూ ఉండరు! న్యాయం ఉంటుందా?

# సైలెంట్‌గా నరాలు తెంచినట్లే

## భవిష్యత్తులో పాక్‌కు భరించలేని బాధ..!

**జమ్మూకశ్మీర్‌లో పహల్గాం దాడి తర్వాత భారత్ పాక్‌కు ఊహించని దెబ్బకొట్టింది. న్యూఢిల్లీ మిలిటరీ చర్యలు తీసుకొంటుందని ఊహించిన పాక్ సైనికాధికారులు సరిహద్దుల్లో తమ వనరులు మోహరించుకొని కూర్చొన్నారు. కానీ, వారి ఊహకు అందని దెబ్బకొట్టింది భారత్. అదే సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం. వాస్తవానికి గతంలో పాక్‌తో యుద్ధాలు, సైనిక ఘర్షణలు జరిగినప్పుడు కూడా దయతో భారత్ ఈ ఒప్పందాన్ని రద్దు చేయకుండా కట్టుబడింది. ఎందుకంటే ఆ నదుల జలాలు పొరుగుదేశానికి జీవనాడులు. కానీ, ఈసారి సహనం నశించిపోవడంతో ఈ నిర్ణయం తీసుకొంది.**



ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన నీటి పంపిణీల్లో సింధూ జలాల ఒప్పందం ఒకటి. 1960లో ప్రపంచ బ్యాంక్ మధ్యవర్తిత్వంతో భారత్–పాక్ దీనిని కుదుర్చుకొన్నాయి. ఆరు నదుల నీటిని ఇరుదేశాలు పంచుకొన్నాయి. దీని కింద సింధూ, జీలమ్, చీనాబ్ నదుల నీరు పాకిస్థాన్‌కు దక్కింది. ఇవి కాకుండా బియాస్, సట్లెజ్ జలాలు కూడా వెళుతుంటాయి. ఇక భారత్ ఈ నదుల్లో ప్రవహించే నీటిని పాక్‌కు చేరేలా వాడుకోవాలి. అంటే జలవిద్యుత్ ఉత్పత్తి వంటి వాటికి మాత్రమే వినియోగించాలి. కానీ, పాక్ ఈ నీటి పైనే ఆధారపడింది. దీనిని దృష్టిలో ఉంచుకొనే ఎన్ని సంఘర్షణలు జరిగినా భారత్ దయతో ఈ ఒప్పందం కొనసాగించింది.

**నిలిపివేతతో తీవ్ర పరిణామాలే..**

ఈ ఒప్పందం నిలిపివేత పాకిస్థాన్‌ను ఎండబెడుతుంది. ఆ దేశంలో నీటి సరఫరా అత్యధికంగా ఈ నదుల పైనే ఆధారపడింది. ఆ దేశంలో 23.7 కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలకు ఈ జలాలను వాడతారు. కరాచీ, లాహోర్, ముల్తాన్ నగరాలు నేరుగా ఈ నదుల నీటినే ప్రజలకు అందిస్తున్నాయి.

పాక్ వ్యవసాయానికి వాడే నీటిలో 80శాతం ఈ ఒప్పందం కింద లభించేదే. 16 లక్షల హెక్టార్లు సాగవుతుంటాయి. ముఖ్యంగా పాక్ రాజకీయాలు, సైన్యాన్ని శాసించే పంజాబ్ ప్రావిన్స్‌కు ఇది జీవనాడి. ఆ దేశ జీడీపీలో 23 శాతం వ్యవసాయం నుంచే లభిస్తుంది. ఇక గ్రామీణ ప్రాంతాల్లో 68 శాతం ప్రజలు దీనిపైనే ఆధారపడ్డారు.

సింధూ బేసిన్ నుంచి పాక్‌కు 154.3 మిలియన్ ఎకరాల అడుగుల (ఎమ్ఏఎఫ్) నీటిని ఏటా సరఫరా చేస్తోంది. ఆ దేశ ఆహారభద్రతకు ఇది చాలా కీలకం.

పాకిస్థాన్ ఇప్పటికే తీవ్రమైన నీటి కరవులో ఉంది. ఆ దేశ ఇరిగేషన్ మేనేజ్‌మెంట్ అధ్వానస్థితికి చేరింది. భూగర్భజలాలు పడిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉప్పునీరు చొచ్చుకొస్తోంది.

పాకిస్థాన్ విద్యుత్తుకు కీలకమైన మంగల డ్యామ్‌ను జీలమ్ నదిపై నిర్మించారు. ఇది ఏటా ఆ దేశ విద్యుత్తు ఉత్పత్తిలో 8 శాతం ఇక్కడి నుంచే జరుగుతుంది. ఇక సింధూ నదిపై నిర్మించిన తర్బెల డ్యామ్ పాక్ వినియోగంలో 16 శాతానికి సమానమైన విద్యుత్తును తయారుచేస్తుంది. తాజాగా సింధూ జలాల ఒప్పందంతో పాక్‌లో 24శాతం జల విద్యుత్తుపై ప్రతికూల ప్రభావం పడనుంది.

మరోవైపు, తనకు ఇప్పటికే వస్తున్న నీటిని నిల్వ చేసుకొనే సామర్థ్యం పాక్‌కు లేదు. అక్కడ మంగలా, తర్బెల డ్యామ్‌లు కేవలం 14.4 ఎమ్ఏఫ్ నీటిని మాత్రమే నిల్వ చేయగలవు. పాక్ వాటాగా ఏటా లభించే నీటిలో ఇది 10 శాతానికి సమానం.

పాకిస్థాన్ జీడీపీలో 25శాతం ఈ నదుల నుంచే లభిస్తోందంటే.. భారత నిర్ణయం ఆ దేశాన్ని భవిష్యత్తులో ఎలా ప్రభావితం చేయనుందో అర్థం చేసుకోవచ్చు.

**నిపుణులు ఏమంటున్నారు..?**

గతంలో సింధూజలాల కమిషనర్‌గా పనిచేసిన ప్రదీప్‌కుమార్ సక్సేనా దీనిపై స్పందిస్తూ.. "నదికి ఎగువ భాగాన ఉన్న దేశంగా భారత్‌కు అధిక ఆప్షన్లు ఉంటాయి. ఈ ఒప్పందం రద్దుకు తొలి అడుగుగా.. ఈ సస్పెన్షన్‌ను చూడొచ్చు. ఇక ఒప్పందం రద్దుకు సరైన ప్రొవిజన్లు ఏమీ లేవు. కానీ, వియన్నా కన్వెన్షన్ ఆన్ లా ఆఫ్ ట్రీటీస్‌లోని ఆర్టికల్ 62 ప్రకారం పరిస్థితులు ఉంటే రద్దు చేసుకోవచ్చు.

సింధూ జలాల ఒప్పందం కింద కిషన్ గంగా ఇతర రిజర్వాయర్లలో పేరుకున్న బురదను తొలగించేందుకు నీటి విడుదలను ఈ ఒప్పదం ఆపుతుంది. ఎందుకంటే.. ఇప్పుడు నీరు దిగువకు విడుదల చేస్తే.. మళ్లీ నీరు నింపేందుకు ఆగస్టు వరకు ఎదురుచూడాల్సిందే. తాజాగా ఒప్పందం సస్పెన్షన్‌తో ఎప్పుడంటే అప్పుడు దిగువకు విడుదల చేసి.. తాజా నీటిని నింపుకొనే అవకాశం లభిస్తుంది. నిజంగా భారత్ ఇలా చేస్తే.. పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో పంటలు తీవ్రంగా దెబ్బతింటాయి" అని పేర్కొన్నారు. ఇక వర్షాకాలంలో నీటి నిల్వలపై ఆంక్షలు తొలగినట్లే. కశ్మీర్‌లోయలో జీలం నది వరదలు రాకుండా నిర్మాణాలు చేపట్టేలా స్వేచ్ఛగా చర్యలు తీసుకోవచ్చు.

**తక్షణం లేకపోయినా.. మెల్లగా నొప్పి తెలుస్తుంది**

భారత నిర్ణయం ప్రభావం తక్షణమే పాక్‌పై కనిపించకపోవచ్చు. నీటి ప్రవాహాన్ని వెంటనే ఆపడం సాధ్యం కాదు. సింధూ జలాలను నిల్వ చేయడానికి, మళ్లించడానికి తగిన వసతులు లేవు. ఇప్పటివరకు ఉన్న ఒప్పందం కారణంగా సింధూ, జీలం, చీనాబ్ నదుల ప్రవాహానికి ఆటంకం కలిగించే నిర్మాణాలు చేపట్టకూడదు. కాకపోతే తక్షణమే 5–10శాతం ప్రవాహాన్ని మాత్రం తగ్గించగలదు. ఒప్పందం నిలిపివేతతో భారత్ స్వేచ్ఛగా నిర్మాణాలు చేపట్టవచ్చు. ఇక్కడ భారీ డ్యామ్‌లకు ఏళ్ల సమయం పట్టొచ్చు. కానీ, ఒక్కసారి నిర్మాణాలు జరిగితే పాక్ గొంతు ఎండినట్లే. మహా అయితే పాక్ ప్రపంచ బ్యాంక్ లేదా ఐరాసకు వెళ్లి గోడు వెళ్లబోసుకుంటుంది.

# సిక్సర్ల కింగ్ రికార్డును బద్దలు కొట్టిన హిట్ మ్యాన్!

## ఇక ముంబైకి అతనొక్కడే రారాజు!

**రోహిత్ శర్మ ముంబై తరపున అత్యధిక సిక్సర్లు కొట్టి చరిత్ర సృష్టించాడు. SRHపై మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ అద్భుతంగా రాణించి 16 ఓవర్లలోనే విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో ముంబై ప్లేఆఫ్స్ రేసులో ముందంజ వేసింది. రోహిత్ ఫామ్, బౌలర్ల ప్రదర్శన కలిసిరావడంతో ముంబై మరింత బలమైన జట్టుగా అవతరించింది.**



టీ20 ఫార్మాట్‌లో ముంబై ఇండియన్స్ తరపున అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా రోహిత్ శర్మ కొత్త చరిత్ర సృష్టించాడు. జయదేవ్ ఉనద్కట్‌పై ఒక సిక్స్ కొట్టి, తనే ముంబై తరపున అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా నిలిచాడు. ఇప్పటివరకు రోహిత్ ముంబై తరపున మొత్తం 259 సిక్సర్లు బాదాడు, అందులో ఐపీఎల్‌తో పాటు ఛాంపియన్స్ లీగ్ మ్యాచ్‌లు కూడా ఉన్నాయి. దీంతో అతను గతంలో 258 సిక్సర్లతో అగ్రస్థానంలో ఉన్న కీరన్ పొలార్డ్‌ను అధిగమించాడు. ఈ జాబితాలో సూర్యకుమార్ యాదవ్ 127 సిక్సర్లతో మూడవ స్థానంలో ఉండగా, హార్దిక్ పాండ్యా 115 సిక్సర్లతో నాల్గవ స్థానంలో ఉన్నాడు. ఐదవ స్థానంలో 106 సిక్సర్లతో ఇషాన్ కిషన్ ఉన్నాడు, అయితే ప్రస్తుతం అతను సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతున్నాడు. రోహిత్ శర్మ ఇప్పటివరకు 12,000కి పైగా టీ20 పరుగులు సాధించడంతో పాటు, వరుసగా అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడుతూ, తన ఫామ్‌కి తిరిగి వచ్చినట్టు చూపించాడు. అతని ఫామ్ ముంబై ఇండియన్స్ జట్టును తిరిగి ట్రాక్‌లోకి తీసుకొచ్చింది. ఈ సీజన్‌లో వరుసగా 4 విజయాలు నమోదు చేసిన ముంబై జట్టు, ఇప్పుడు చాలా ప్రమాదకరంగా కనిపిస్తోంది. రోహిత్ శర్మ మాజీ కెప్టెన్‌గా జట్టును నడిపిస్తూ నాలుగో విజయాన్ని కూడా సాధించాలని చూస్తున్నాడు. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై జట్టు ఈసారి కూడా ఐపీఎల్ 2025 ప్లేఆఫ్‌ల రేసులో శక్తివంతంగా కనిపిస్తోంది. హైదరాబాద్‌లో జరిగిన SRH vs MI మ్యాచ్‌లో ముంబై జట్టు పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. మ్యాచ్ ఆరంభం నుంచే MI కొత్త బాల్ బౌలర్లు అద్భుత ప్రదర్శన చేశారు. ట్రెంట్ బౌల్ట్ తన నాలుగు వికెట్లతో విజయం పునాది వేసాడు. SRH జట్టు కేవలం 40 పరుగుల లోపే ఐదు కీలక వికెట్లు కోల్పోయింది. ఈ ప్రదర్శనతో ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో వేగంగా పైకి ఎగబాకుతోంది. రోహిత్ శర్మ సాధించిన ఈ రికార్డు, అతని ఫామ్, జట్టు విజయాలు. ఇవన్నీ కలిసి ముంబై ఇండియన్స్‌ను ఐపీఎల్ 2025లో తిరిగి పవర్‌ఫుల్ కంటెండర్‌గా నిలబెట్టాయి.

గత ఐపీఎల్ సీజన్‌లో రన్నరప్‌గా నిలిచిన SRH, ఈ సారి దూకుడు విధానాన్ని ఉపయోగించి మ్యాచ్‌లు ఆడటంతో, అనేక సమస్యలకు గురైంది. వాంఖడేలో MI చేతిలో ఓడిన తర్వాత హోమ్ గ్రౌండ్ అయిన హైదరాబాద్‌లో తిరిగి గెలుపుపై ఆశలు పెట్టుకున్నారు. అయితే, ఆట మొదలైన వెంటనే పరిస్థితులు పూర్తిగా SRH దెబ్బతిన్నట్లు కనిపించాయి. మొదటి 35 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోవడం వారి పతనానికి అద్దం పట్టింది. హెన్రిచ్ క్లాసెన్ మరియు అభినవ్ మనోహర్ లాంటి ఆటగాళ్లు కొన్ని విలువైన పరుగులు చేసినప్పటికీ, మొత్తంగా SRH జట్టు కేవలం 143 పరుగులకే పరిమితమైంది. ఇదే సమయంలో MI బ్యాటర్లు పూర్తి ఆధిపత్యం చూపిస్తూ, కేవలం 16 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించారు. ఈ ఓటమితో SRH ప్లేఆఫ్స్ రేసులో మరింత వెనుకపడిపోయింది.

# నువ్వసలు ఆటగాడివేనా?

## బూమ్ బూమ్ పై మండిపడుతున్న నెటిజన్లు!



**ఐపీఎల్ 2025లో బుమ్రా మైదానంలో అద్భుతంగా రాణిస్తున్నా, అతని ప్రవర్తనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. SRHపై మ్యాచ్‌లో అభినవ్‌కు బంతి తగిలినప్పటికీ బుమ్రా స్పందించకపోవడం అభిమానులను బాధించింది. అయితే అదే మ్యాచ్‌లో బుమ్రా తన 300వ టీ20 వికెట్‌ను తీసి కొత్త మైలురాయిని చేరాడు. ముంబై తరపున లసిత్ మలింగా సరసన నిలిచిన బుమ్రా, ఇప్పుడు IPL చరిత్రలో ఎనిమిదవ అత్యధిక వికెట్ బౌలర్‌గా ఉన్నాడు.**

ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ జట్టు వరుసగా విజయాలు సాధిస్తూ పాయింట్ల పట్టికలో శక్తివంతంగా కొనసాగుతోంది. జట్టు విజయాల్లో జస్ప్రీత్ బుమ్రా కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, అతని ప్రవర్తనపై మైదానంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో, బుమ్రా వేసిన ఒక వేగమైన ఫుల్‌టాస్ డెలివరీ SRH బ్యాటర్ అభినవ్ మనోహర్‌కు నడుము దగ్గర తగిలి, అతను నేలపై పడిపోయాడు. కానీ అప్పుడు బుమ్రా అతని ఆరోగ్య స్థితిని చూసుకోకుండా నేరుగా తన మార్క్‌కు తిరిగిపోయాడు. ఈ ఘటనపై అభిమానులు తీవ్రంగా స్పందిస్తూ, "బుమ్రా అంత గొప్ప ఆటగాడు కాదు" అంటూ విమర్శలు చేశారు. ఈ సంఘటన 13వ ఓవర్‌లో చోటు చేసుకుంది, ఈ ఓవర్‌లో అభినవ్ ఒక బంతికి సిక్సర్ కొట్టాడు. దానికి ప్రతిగా బుమ్రా యార్కర్ వేసేందుకు ప్రయత్నించగా అది ఫుల్‌టాస్‌గా మారి బ్యాటర్‌కు తగిలింది. బుమ్రా ఆ వెంటనే వెనక్కి నడుచుకుంటూ వెళ్లిపోవడం అభిమానులకే కాకుండా, కొంతమందికి ఆటగాళ్ల ప్రవర్తనపైనే సందేహాలను తెస్తుంది. ఇంతటి విమర్శల మధ్య బుమ్రా తన కెరీర్‌లో మరో మైలురాయిని అధిగమించాడు. %బా=ఎ%పై మ్యాచ్‌లో 1/39 గణాంకాలతో బౌలింగ్ చేసిన బుమ్రా, హెన్రిచ్ క్లాసెన్‌ను ఔట్ చేస్తూ తన 300వ టీ20 వికెట్‌ను నమోదు చేశాడు. అతను ఈ ఘనత సాధించిన నాల్గవ భారత బౌలర్‌గా నిలిచాడు. ఇప్పటి వరకు 238 టీ20 మ్యాచ్‌ల్లో బుమ్రా 300 వికెట్లు పడగొట్టి, అత్యుత్తమ గణాంకాలు 5/10గా ఉన్నాయని నమోదు అయింది. ఈ జాబితాలో అతనికి తోడుగా ఉన్నవారు రవిచంద్రన్ అశ్విన్ (315 వికెట్లు), భువనేశ్వర్ కుమార్ (318 వికెట్లు), యుజ్వేంద్ర చాహల్ (373 వికెట్లు).

ఇక ముంబై ఇండియన్స్ తరఫున అతను శ్రీలంక దిగ్గజం లసిత్ మలింగతో సమంగా 170 వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. 138 మ్యాచ్‌ల్లో 22.78 సగటుతో 170 వికెట్లు తీసిన బుమ్రా, ఐపీఎల్ చరిత్రలో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్లలో ఎనిమిదవ స్థానంలో ఉన్నాడు. ఐపీఎల్ 2025లో ఇప్పటి వరకు 5 మ్యాచ్‌లలో 5 వికెట్లు తీసిన బుమ్రా, మైదానంలో అతని ప్రదర్శనతో ఆకట్టుకున్నా, కొన్ని విలువల విషయంలో కొన్ని ప్రశ్నలు ఎదుర్కొంటున్నాడు. ఇది అతను భవిష్యత్తులో ఎలా స్పందిస్తాడో చూడాల్సిన విషయంగా మారింది.

# ముంబై చేతిలో ఓటమి..

## ఎస్‌ఆర్‌హెచ్ ఆటగాళ్లపైకి బాటిల్స్ విసిరేసిన ఫ్యాన్స్!



ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా బుధవారం (ఏప్రిల్ 23) ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 143 పరుగులు మాత్రమే చేసింది. హెన్రీచ్ క్లాసెన్(44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 71), అభినవ్ మనోహర్(37 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 43) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆ తర్వాత బ్యాటింగ్ కు దిగిన ముంబై 15.3 ఓవర్లలో కేవలం మూడు వికెట్లు కోల్పోయి టార్గెట్ ను ఛేదించింది. రోహిత్ శర్మ 70 పరుగులతో ముంబైను ఈజీగా గెలిపించాడు. కాగా ఈ ఓటమితో ఎస్ ఆర్ హెచ్ ప్లే ఆఫ్ అవకాశాలు దాదాపు సన్నగిల్లాయి. దీంతో ఆ జట్టు అభిమానులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. ఈ క్రమంలోనే ముంబై చేతిలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటమిని తట్టుకోలేని ఫ్యాన్స్.. ఆటగాళ్లపై వాటర్ బాటిల్స్ విసిరేశారంటూ ఓ వీడియో నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోను చూసిన వారందరూ ఇది నిజమే అనుకుంటున్నారు. కానీ ఇది ఒక ఫేక్ వీడియో. EpicCommentsTelugu అనే ఒక ఇన్ స్టా గ్రామ్ యూజర్.. ఈ ఫేక్ వీడియోను షేర్ చేశాడు. సదరు యూజర్ ఆర్‌సీబీ ఫ్యాన్ అయినట్లున్నాడు. అందుకే ఎస్‌ఆర్ హెచ్ ఆటగాళ్లు, ఫ్యాన్స్ ను రెచ్చగొట్టేలా ఈ ఫేక్ వీడియోను షేర్ చేస్తున్నాడు. ఇది ఫేక్ వీడియో అని, మిస్ లీడింగ్ కంటెంట్ అని ఎక్స్ ఏఐ టూల్ గ్రోక్ కూడా స్పష్టం చేసింది. ఈ ఘటన బుధవారం జరిగిన మ్యాచ్‌లో అసలు జరగలేదని, మైదానంలోకి బాటిల్స్ విసిరేసారనడానికి స్పష్టమైన ఆధారాలు లేవని గ్రోక్ క్లారిటీ ఇచ్చిది. పైగా ఉప్పల్ స్టేడియం రూల్స్ ప్రకారం వాటర్ బాటిల్స్‌ను అనుమతించరని కూడా గ్రోక్ పేర్కొంది. కానీ కొంత మంది ఈ ఫేక్ వీడియోను నిజమేనని పొరబడుతున్నారు. అదే సమయంలో ఇతరుల జట్లను, ఆటగాళ్లను టార్గెట్ గా చేసుకుని ఇలాంటి వీడియోలు క్రియేట్ చేయడం బాధాకరమంటున్నారు.

# పాకీలకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్! ఇకపై దానికి నో ఛాన్స్?

పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర ఆవేదన కలిగించింది. ఈ నేపథ్యంలో బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పాక్‌తో ఇకపై ద్వైపాక్షిక క్రికెట్ సిరీస్‌లు ఉండవని స్పష్టం చేశారు. భారత ప్రభుత్వం సూచించిన విధంగానే బోర్డు పనిచేస్తుందని తెలిపారు. క్రీడా సంబంధాలపై జాతీయ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ బీసీసీఐ తీర్మానం స్పష్టంగా వెల్లడైంది.

భారత క్రికెట్ ప్రపంచంలోని అతిపెద్ద కార్నివాల్‌గా ప్రసిద్ధి చెందిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రస్తుతం దాని 18వ ఎడిషన్ రెండవ దశలో కొనసాగుతోంది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను ఆకర్షిస్తున్న ఈ టోర్నీ నడుమ, ఏప్రిల్ 22న జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడి భారతదేశాన్ని కుదిపేసింది. ఈ దాడిలో మొత్తం 28 మంది పౌరులు ప్రాణాలు కోల్పోవడంతో దేశవ్యాప్తంగా తీవ్ర నిరాశ వ్యాప్తించింది. ఈ సంఘటన భారత్, పాకిస్తాన్ మధ్య సంబంధాల్లో తిరిగి ఉద్రిక్తతలకు దారితీసింది. గతంలో ఎన్నో కారణాల వల్ల ఆ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక క్రికెట్ సంబంధాలు నిలిచిపోయాయి. చివరిసారిగా 2012లో మాత్రమే భారత్-పాక్ క్రికెట్ సిరీస్ జరిగింది. అప్పటి నుండి, ఎప్పటికప్పుడు ఈ రెండు దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్‌లు జరగాలన్న డిమాండ్ వినిపించినప్పటికీ, తాజా ఉగ్రదాడి ఆ ఆశల్ని మరోసారి వెనక్కి నెట్టింది.

ఈ నేపథ్యంలో బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ఘాటుగా స్పందించారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన ఆయన, భారత ప్రభుత్వం ఇచ్చే మార్గదర్శకాలకు అనుగుణంగా క్రికెట్ బోర్డు పనిచేస్తుందని స్పష్టంగా తెలిపారు. "మేము బాధితుల కుటుంబాలతో ఉన్నాం. ఈ దాడిని ఖండిస్తున్నాం. ప్రభుత్వం ఏ విధంగా ఆదేశిస్తుందో, మేము అదే చేస్తాం," అని చెప్పారు. అలాగే, పాకిస్తాన్‌తో ఇకపై ద్వైపాక్షిక క్రికెట్ సిరీస్‌లు ఆడే ఉద్దేశం బీసీసీఐకు లేదని ఆయన స్పష్టం చేశారు. "భవిష్యత్తులో కూడా పాకిస్తాన్‌తో ఏవైనా ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడం అసాధ్యం. కానీ ఐసిసి టోర్నమెంట్లలో మాత్రమే మేము ఆ దేశంతో ఆడాల్సి వస్తుంది, అది అంతర్జాతీయ ఒప్పందాల కారణంగా," అని రాజీవ్ శుక్లా పేర్కొన్నారు.

ఈ వ్యాఖ్యలు నేపథ్యంలో, భారత మహిళల జట్టు, పాకిస్తాన్ మహిళల జట్టు మధ్య వచ్చే ప్రపంచ కప్ మ్యాచ్‌లో ఈ ఉదంతం ప్రభావం ఎలా ఉంటుందో, రెండు బోర్డులు దీన్ని ఎలా సమర్థంగా ఎదుర్కొంటాయో అన్నది ఇప్పుడు అందరిలో ఆసక్తి కలిగిస్తోంది. దేశ భద్రతకు ప్రధాన ప్రాధాన్యత ఇస్తూనే, క్రీడా సంబంధాల్లో కూడా కఠినమైన వైఖరిని పాటించాల్సిన అవసరం ఉందని రాజీవ్ శుక్లా వ్యాఖ్యలు బలంగా సూచిస్తున్నాయి. ఈ సంఘటనల నేపథ్యంలో పాక్‌తో క్రికెట్ సంబంధాలు కొనసాగించరాదన్న నిర్ణయం పై బీసీసీఐ స్పష్టత ఇచ్చినట్లు కనిపిస్తోంది.

# ఐపీఎల్‌లో కామెంటరీ.. కట్ చేస్తే.. పీఎస్‌ఎల్‌లో ప్లేయర్‌గా.. ఎవరో తెలిస్తే షాక్ అవుతారు

**పహెల్గామ్ దాడి జరిగిన రెండు రోజుల తర్వాత ఒక సీనియర్ క్రికెటర్ పాకిస్తాన్ చేరుకున్నాడు. అతను గతంలో ఐపీఎల్ లో అదరగొట్టాడు. అయితే ఈ సీజన్ కోసం జరిగిన వేలంలో ఎవరూ అతనిని తీసుకునేందుకు ఆసక్తి చూపించలేదు. దీంతో PSL కోసం పాకిస్తాన్ లోకి అడుగు పెట్టాడు.**

జమ్మూ కాశ్మీర్‌లోని పహెల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన తర్వాత దేశవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ దాడి వెనుక పాకిస్తాన్‌లోని ఉగ్రవాద సంస్థల హస్తం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంతలో, న్యూజిలాండ్ దిగ్గజ క్రికెటర్ కేన్ విలియమ్సన్ పాకిస్తాన్ చేరుకున్నాడు. బుధవారం (ఏప్రిల్ 24) లాహోర్‌లో అడుగు పెట్టాడు. విలియమ్సన్ PSL 2025లో ఆడటానికి పాకిస్తాన్ వెళ్లాడు. ప్రస్తుత సీజన్ కోసం అతను కరాచీ కింగ్స్‌తో జట్టుతో కలవనున్నాడు. అతను గతంలో IPL 2025లో వ్యాఖ్యాతగా కనిపించాడు. గతంలో IPLలో అదరగొట్టిన కేన్ మామ ఇప్పుడు పీఎస్ఎస్‌లో సత్తా చాటేందుకు సిద్ధమయ్యాడు. కేన్ విలియమ్సన్ PSLలో అరంగేట్రం చేయనున్నాడు. అతను ఏప్రిల్ 25న క్వెట్టా గ్లాడియేటర్స్‌తో పాకిస్తాన్ లీగ్‌లో తన తొలి మ్యాచ్ ఆడతాడు. కరాచీ కింగ్స్ అతన్ని సప్లిమెంటరీ ప్లేయర్‌గా డ్రాఫ్ట్ చేసింది. నివేదిక ప్రకారం, అతనికి 50 వేల డాలర్లు అంటే రూ.42.70 లక్షలు లభిస్తాయి. ఈ సీజన్‌లో అతను కరాచీ తరపున మొదటి ఐదు మ్యాచ్‌లు ఆడలేకపోయాడు. ఈ సంవత్సరం ప్రారంభంలో, కరాచీ జట్టు కేన్ విలియమ్సన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. కానీ అతను ఐపీఎల్‌లో కామెంటరీగా ఉన్నాడు. కాబట్టి అతను సీజన్‌లో సగం వరకు PSLలో కనిపించలేదు. భారతదేశంలో తన ఒప్పందాన్ని పూర్తి చేసిన తర్వాత, అతను ఇప్పుడు ఈ పాకిస్తానీ లీగ్‌లో ఆడనున్నా. 34 ఏళ్ల విలియమ్సన్ తన పాత సహచరుడు డేవిడ్ వార్నర్‌తో కలిసి సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో ఆడనున్నాడు. ఈ సీజన్‌లో కరాచీ జట్టుకు వార్నర్ నాయకత్వం వహిస్తున్నాడు. కేన్ విలియమ్సన్ ఐపీఎల్‌లో మంచి రికార్డు ఉంది. అతను 2015 నుండి 2024 వరకు 10 సీజన్లు ఆడాడు. 2025 మెగా వేలంలో ఎవరూ అతన్ని కొనుగోలు చేయలేదు. దీంతో అతను కామెంట్రీ చేయాలని నిర్ణయించుకున్నాడు..



